

పత్తి రైతుల కోసం
**వాట్సాప్ సేవలు**

2లో


RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 273 శనివారం 26 అక్టోబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ఫోన్ ట్యాపింగ్...

## సీఎం రేవంత్ పై కేటీఆర్ సంచలన ఆరోపణలు



**మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నారన్న కేటీఆర్**

**దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని ప్రకటన చేయాలని సవాల్**

**రూ.50 లక్షల బ్యాగుతో దొరికిన వ్యక్తిని దొంగ అనకుంటే ఏమంటారని ఎద్దేవా**

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర మంత్రులు, సొంత పార్టీ ఎమ్మెల్యేలు, తనతో సహా ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రుల ఫోన్లతో పాటు తన ఫోన్ ను ట్యాపింగ్ చేయడం లేదని సీఎం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.దమ్ముంటే ఆయన కెమెరాల ముందు లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. తాను కూడా సిద్ధమే అన్నారు. హైదరాబాద్‌లో ఏబీపీ సదరన్ కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ... **మిగతాది 2లో...**



# మూసీపై రగడ ఎందుకు ?

## మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి

**వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి**
**సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు**

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో




అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు.
**మిగతాది 2లో...**

# నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత



2లో.

**రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం**
**బెంగలూరు, గోవా నుంచి సరఫరా**
**నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి**

# ముద్ర లోన్ ఇక రెండింతలు!

- పీఎంఎంవై కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల రుణం
- రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ ప్రకటన
- బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ద్వారా ముద్ర రుణాలు

**అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద ఇచ్చే రుణ పరిమితిని రెండింతలు చేసింది. ఈ స్కీం కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల వరకు రుణం ఇస్తున్నారు. దీనిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు.బడ్జెట్ ప్రవేశపెట్టిన




2024 జులై 23 నుంచి ఇది అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఆర్థిక మద్దతు, కొత్త వ్యాపారాల అభివృద్ధి, విస్తరణకు మద్దతు ఇవ్వడం పీఎంఎంవై ప్రధాన ఉద్దేశం. ఈ స్కీంను 2015లో మోదీ ప్రభుత్వం ప్రారంభించింది. సమీప బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల నుంచి ముద్ర లోన్లు వస్తాయి.

# ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి

**టీజీఎస్పీ పోలీస్ కుటుంబాల డిమాండ్**
**సచివాలయ ముట్టడికి యత్నం.. ఉద్రిక్తత**
**కొండాపూర్, యూసుఫ్‌గూడలో ధర్నా**
**టీజీఎస్పీ సర్క్యులర్ తాత్కాలికంగా నిలిపివేత**



**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
బెటాలియన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని వారి కుటుంబ సభ్యులు సెక్రటేరియట్ ఎదుట శు క్రవారం ఆందోళన చేశారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల దుర్భర పరిస్థితిపై వారి కుటుంబసభ్యులు చేస్తున్న ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. ఇప్పటి వరకు బెటాలియన్ ఎదుట ధర్నా చేసిన కానిస్టేబుళ్ల భార్య లు శు క్రవారం రాష్ట్ర సచివాలయం ఎదుట నిరసన తె లిపారు.
**మిగతాది 2లో...**



2లో.

# అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

**హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా నిలపడమే లక్ష్యమని వ్యాఖ్య**
**యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు వెల్లడి**

# మూసీలో ఉండడానికి నేను రెడీ

- సిఎం సవాల్‌ను స్వీకరిస్తున్నాం
- ఆయన మూసీ ప్రాంతంలో పర్యటిస్తారా?
- మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదు..పేదల ఇళ్లు కూల్చడాన్నే వ్యతిరేకిస్తున్నాం
- బిజెపి మహాధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
మూసీ సుందరీకరణకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి విసిరి న సవాల్‌కు తాము సి ద్ధంగా ఉ న్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తు న్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ఆ ప్రాజెక్టును విరమించుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ సవాల్ చేశారని, అందుకు తాము సిద్దమేనని, అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించేందుకు సిద్దమేనా అని సవాల్ విసిరారు. **మిగతాది 2లో...**




2లో.

# మంత్రిగా ఉండి అలా మాట్లాడటం తగదు

**కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాలో**
**మంత్రి కొండా సురేఖపై కోర్టు ఆగ్రహం**
**ఈ విషయమై మరోసారి కేటీఆర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని సూచన**
**మంత్రి మాట్లాడిన వీడియోలు, వార్తలు తొలగించాలని సోషల్ మీడియాకు ఆదేశాలు**

# తెలంగాణ నుంచే కులగణన ప్రారంభిస్తున్నాం




2లో.

# మూసీలో ఉండడానికి నేను రెడీ

(మొదటి పేజి తరువాయి)

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం జరిగిన బిజెపి మహా ధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. మూసీ ప్రక్షాళన, ఆధునీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే పేదల ఇళ్లను నిర్ధాక్షణ్యంగా కూల్చివేయడానికి తాము అంగీకరించమని అన్నారు. పేదలకు బిజెపి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని, నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ ఇంతవరకు శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు.కొత్తగా ఇవ్వకపోగా ఎన్నో ఏళ్లగా నివశిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసి పూసి మారేడుకాయ చేశారని ఆరోపించారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే ఇప్పుడు రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితు కోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి పోలీసులతో వస్తారా..? ఎలా వస్తారో కానీ మూసీ బస్తీల్లోకి రావాలి, ఆయనను ప్రజలు ఏమీ అనకుండా తాము రక్షణగా ఉంటామని కిషన్‌రెడ్డి తెలిపారు. డ్రైయినేజీ విధానం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు.ఆరు గ్యారెంటీల అమలును డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని ఆరోపించిన ఆయన ఆ పార్టీలో ఎవరికీ వారే సీఎంలంటూ సెటైర్ వేశారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు రూ.2 వేల కోట్లా అని ఆయన సిఎం రేవంత్‌ను నిలదీశారు. మూసీ ప్రాజెక్టు కన్నా ఖరీదైన ప్రాజెక్టు మరెక్కడా లేదేమోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణపై ఆయనకే స్పష్టత లేదని అన్నారు.




మొన్నటి వరకు హైడ్రా పేరుతో చేపట్టిన ఆపరేషన్ ఆ బాధితుల్లో జెసిబి, బుల్డోజర్లు అనే భయం కనిపించాయని,ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని, ఇప్పుడు విషం కక్కుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశానని, మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతి ఇచ్చింది గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇటీవల రేవంత్ లండన్ వెళ్లి ఒక నది చూశారు, అది చూసే మూసీప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు అవుతుందని అన్నారు. నిన్న సియోల్‌కు నేతలను పంపారు, వాళ్ళు ఇప్పుడు ఎంత చెప్తారో చూడాలని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటారు, పునరుజ్జీవనం అని మరోసారి అంటారని, అదేంటో ఆయనకే క్లారిటీ లేదని చురకలు వేశారు. తమకు కేసులు, లాఠీలు కొత్త కాదు, ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో, మేము కొట్లాడేందుకు సిద్ధమని ముఖ్యమంత్రిపై బండి సంజయ్ ధ్వజమెత్తారు.లంకె బిందెలు ఖాళీగా ఉన్నాయని చెప్పావు కదా ఆ లంకె బిందెలు మూసీలో ఉన్నాయా? అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిజెపి మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే ఆ ఇండ్లకు అనుమతి ఇచ్చారని, ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణను ఏటీఎంలాగా మార్చుకోవాలనుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్లు, అక్రమ సంపాదన కోసమే పేదల ఇండ్లను కూలిస్తే బిజెపి చూస్తూ ఉరుకోబోదని హెచ్చరించారు. తమకు లండన్, సియోల్ అక్కర్లేదు, మా హైదరాబాద్ లాగానే ఉంచండి చాలు, గతంలో కేసీఆర్ ఇస్తాంబుల్ లాగా మారుస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మీరు లండన్, సియోల్ అంటున్నారని రేవంత్‌పై మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు పేదల భూములే కనిపిస్తున్నాయా? ఎంఐఎం నేతలవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేదల నివాసాలు కూల్చి ఎంఐఎం నేతలవి ఎందుకు కూల్చడం లేదని నిలదీశారు.బిజెపి చేపట్టిన ఆందోళనలతోనే హైడ్రా తోక ముడిచిందని మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అబద్ధాలకు మారుపేరు సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఖాళీ చేయకపోతే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వబోమని బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా బాగుపడాలంటే మూసీ ప్రక్షాళన జరగాలని, కానీ ఇలా బలవంతంగా మరో ప్రాంత ప్రజలను రోడ్డున పడేయొద్దని ప్రభుత్వానికి సూచించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇక నుంచి ఒక్క ఇళ్లు కూల్చిన ఊరుకోము అని హెచ్చరించారు. ఈ ధర్నాలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):** భాగ్యనగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫడ్లర్, అంతర్రాష్ట్ర ఫడ్లర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంది. రెండు ప్రాంతాల్లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. భారీగా డ్రగ్స్ పట్టుబడటంపై శుక్రవారం సీపీ సీపీ ఆనంద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మాదక ద్రవ్యాలపై హైదరాబద్ పోలీసుల పోరు కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. గత నెల రోజుల్లో నార్కోటిక్ పని
తీరుపై సమీక్ష చేసి బలోపేతం చేశామన్నారు. డ్రగ్స్ ముఠాలను అదుపు చేయాలని ఆదేశాలు ఇచ్చామని.. సింథటిక్ డ్రగ్స్ బెంగళూరు, గోవా నుంచి సరఫరా అవుతాయని... న్యాచురల్ డ్రగ్స్ ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఏపీ నుంచి సరఫరా అవుతున్నాయని వెల్లడించారు. బెంగళూర్‌పై ముందుగా దృష్టి పెట్టామని.. ఇందులో రెండు ముఠాలను హెచ్ న్యూ పట్టుకుందని తెలిపారు. వీళ్ళు అందరూ కూడా ఆఫ్రికా దేశానికి చెందినవారన్నారు. మొదటి గ్యాంగ్ లో సుడాన్ దేశస్థులు ఇద్దరు ఉన్నారని తెలిపారు. అబ్దుల్ రెహమాన్ నగరంలో కీలకంగా ఉంటూ లోకల్‌గా డ్రగ్స్ డెలివరీ బాయ్‌లాగా వ్యవహరిస్తున్నాడన్నారు. 2014 లో హైదరాబాదుకు స్టూడెంట్ వీసాపై వచ్చాడని.. అప్పటి నుంచి నగరానికి వస్తూ పోతూ ఉన్నాడన్నారు. గత రెండు సవత్సరాల క్రితం నగరానికి వచ్చి టోలిచౌకీలో ఉంటున్నాడని తెలిపారు. వీసా గడువు ముగిసిన కూడా టోలిచౌకిలో ఉంటున్నాడన్నారు. బెంగళూర్ నుంచి ఖుర్బా అనే సప్లయర్ డ్రగ్స్ ఆర్డర్ తీసుకుంటాడని.. అతనిపై ఇంకా హోల్ సేల్ సప్లయర్స్ ఉన్నారని.. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. రొమేనియా, టాంజానియా, కేరళ , నైజీరియాకు చెందిన మెయిన్ సప్లయర్‌లు ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బెంగళూరులో ఖుర్బా డ్రగ్స్ ఆర్డర్లు స్వీకరిస్తాడన్నారు. హానిన్ అనే వ్యక్తికి డెలివరీ చేయాల్సిన అడ్రస్ చేరవేస్తాడని.. హనిన్ ఇచ్చిన అడ్రస్‌కు రెహమాన్ వెళ్లి డ్రగ్స్ సరఫరా చేస్తాడన్నారు. ఒకరికొకరు కలుసుకోకుండా డ్రగ్స్ సప్లై చేస్తున్నారన్నారు. ఖుర్బాకు నేర చరిత్ర ఉంది. రెహమాన్ ఆపిల్ ఫోన్ సీజ్ చేశాం.. అందులో




చాలా వివరాలు ఉన్నాయి. వినియోగదారుల వివరాలు కూడా వచ్చాయి. వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటాం. వారి వద్ద నుంచి సమాచారం సేకరిస్తాం... అవసరం అయితే అరెస్ట్ చేస్తాం అని సీపీ స్పష్టం చేశారు. ఇక రెండవ కేసులో కూడా బెంగళూరుకు సంబంధాలు ఉన్నాయి. ఇమ్రాన్ అనే వ్యక్తి బంజారాహిల్స్ ఉంటాడు. మత్తు పదార్థాలకు చిన్నప్పటి నుంచి అలవాటు పడ్డాడు. ఫిబ్రవరిలో యాష్ ఆయిల్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు.. ఎండీఎంఏ డ్రగ్స్ సప్లై చేస్తూ పెట్టుబడ్డాడు. ఇమ్రాన్ బెంగళూరుకు వెళ్లి ఓ నైజీరియన్‌తో డ్రగ్స్ సేకరిస్తాడు. డెడ్ డ్రాప్ ద్వారా నందకుమర్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ సేకరిస్తారు. నంద కుమార్‌ను కూడా అరెస్ట్ చేశాం. నైజీరియన్‌తో పాటు నవీన్ అనే కేరళకు చెందిన వ్యక్తి నుంచి కూడా ఇమ్రాన్ డ్రగ్స్ సేకరిస్తాడు . బెంగళూరులో ఉన్న నైజీరియన్‌ను అరెస్టు చేస్తాం. క్యాష్ ఆన్ డెలివరి డెడ్ డ్రాప్ ద్వారా పేమెంట్ తీసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తారని సివి ఆనంద్ తెలిపారు. వినియోగదారుల వివరాలు ఉన్నాయి. వారిని కూడా అదుపులో తీసుకుంటాం. వారి ద్వారా మిగతా కన్స్యూమర్ల వివరాలు కూడా సేకరిస్తాం. నిందితులు డెడ్ డ్రాప్ అండ్ కాంటాక్ట్ లెస్ పద్ధతి ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. సోషల్ మీడియా స్నాప్ చాట్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్స్ తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఆర్డర్స్ ఏ పద్ధతిలో తీసుకున్న మేము గుర్తిస్తాం. మ్యూల్ అకౌంట్ల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగుతున్నట్టు గుర్తించాం. మెయిన్ సప్లయర్లు అందరూ ఫేక్ ఐడెంటీలతో బెంగళూరులో ఉంటున్నారు. ఒరిస్సాలో హ్యాష్ ఆయిల్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించాం. ఏపీ పోలీసుల సహకారంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తాం. పట్టుపడ్డ వారిలో సంపన్నుల కుమారులు కూడా ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలా మంది డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. అనేక సార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అయితే
తాజాగా మరోసారి భాగ్యనగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. లోకల్ పోలీసులతో కలిసి హెచ్ న్యూ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ డ్రగ్ ఫెడ్లర్‌తో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుమయూన్‌నగర్, హెచ్ న్యూ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. విదేశీ డ్రగ్ పెడ్లర్ నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులకు మరో అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్ చిక్కాడు. అతని వద్ద నుంచి 80 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 25 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను హైదరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఫోన్ ట్యాపింగ్...

## సీఎం రేవంత్ పై కేటీఆర్ సంచలన ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు.

రేవంత్ రెడ్డి బాధ్యతాయుతమైన సీఎం పదవిలోకి వచ్చాక కూడా నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాప్రతినిధిని కొనుగోలు చేసేందుకు రూ.50 లక్షల బ్యాగుతో పట్టుబడిన వ్యక్తిని దొంగ అనకుండా ఇంకేమని అంటారని ఎద్దేవా చేశారు.

నాడు మండలి సభ్యులను కొనుగోలు చేసే ప్రయత్నం చేశాడు కాబట్టే ఆయనపై కేసు పెట్టాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పది నెలల కాలంలో అన్నింటా విఫలమైందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తామని చెప్పి... అమలు చేయలేకపోయారన్నారు. మరోవైపు, ఈ సదస్సుకు హాజరైన యువత... కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడింది.

# మూసీపై రగడ ఎందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.

కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబసభ్యులు ఉద యం పెద్ద ఎత్తున హైదరాబాద్ చేరుకుని సెక్రటేరియ ట్ వద్ద ఆందోళన చేపట్టారు. తమ భర్తలను కూలీల కంటే హీనంగా చూస్తున్నారని వాళ్లతో వెట్టిచాకిరి చే యిస్తున్నారని మండిపడ్డారు. బెటాలియన్ కానిస్టేబు ళ్ల భార్యలు, కుటుంబసభ్యులు చేస్తున్న ఆందోళనల తో అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకునే ప్రయ త్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులకు మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఎదురించిన బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలను, ఇత ర కుటుంబసభ్యులను మహిళా కానిస్టేబుళ్లు కొట్టుకుంటూ మరీ వాహనాల్లో తరలించారు. దీంతో సచివాలయం ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# మంత్రిగా ఉండి అలా మాట్లాడటం తగదు

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన రూ.100 కోట్ల సివిల్ పరువు నష్టం దావా కేసుకు సంబంధించి మంత్రి కొండా సురేఖపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సినీ నటులు నాగచైతన్య-సమంతల విడాకుల విషయమ్మీద కేటీఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు సమాజంపై చెడు ప్రభావం చూపే అవకాశముందని, అందుకే ప్రజా వీక్షక సాధానాల్లో ఈ ఉదంతానికి సంబంధించిన సమాచారాన్నంతా వెంటనే తొలగించాలని ఆదేశించింది. బాధ్యత గల ఓ మహిళా మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోందని జడ్జి విస్మయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.మంత్రి పదవిలో ఉండి అసభ్యకరంగా మాట్లాడటం తగదని సురేఖను మందలించింది. ఈ విషయమై మరోసారి కేటీఆర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది. సురేఖతో పాటు ఆమెకు సంబంధించిన వారు, అనుచరులు కూడా ఇకపై ఈ విషయమై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ ఉదంతానికి సంబంధించి ఆమె చేసిన వ్యాఖ్యలను ప్రజా వీక్షక సా?ధనాల్లో నుంచి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. యూట్యూబ్‌తో పాటు ఫేస్‌బుక్, గూగుల్, మెటా తదితర అన్ని సోషల్‌మీడియా వేదికల నుంచి సురేఖ మాట్లాడిన వీడియోలు, వార్తలు తొలగించాలని ఆ సంస్థలకు ఉత్తర్వులిచ్చింది.

# అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

### హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**

హైడ్రా కూల్చివేతలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టం చేశారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్, బీజేపీ సహా విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హైడ్రా కూల్చివేతలపై స్పందించారు.తాను మరోసారి స్పష్టంగా చెబుతున్నానని... గతంలో అనుమతులు ఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేయదని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఓఆర్ఆర్‌ను నిర్మించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మిస్తోందన్నారు.

# తెలంగాణ నుంచే

## కులగణన ప్రారంభిస్తున్నాం

**ఢిల్లీ ,అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం సమావేశమయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియపై వివరణ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా గతేడాది రాహుల్‌గాంధీ కులగణనపై స్పష్టమైన హామీ ఇచ్చారని, దేశవ్యాప్తంగా చేపట్టే ప్రక్రియలో భాగంగా తెలంగాణ నుంచే మొదట ప్రారంభిస్తామన్న మాట మేరకు ఈ విధాన నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం(%ణవజూబ్ఎ జవీ దీష్టుభ్ఱ ఎఱఅఱెథ్ఖుఎథీస్ఖు%) వివరించారు. గత కొన్ని రోజులుగా కులగణన చేపట్టడానికి అనుసరించాల్సిన విధానంపై స్టేట్ బీసీ కమిషన్ కసరత్తు చేస్తున్నదని, ప్రక్రియ సజావుగా, సంతృప్తికరంగా, ఫలితాలు అందించే విధంగా ఉండేందుకు రాష్ట్ర ప్లానింగ్ డిపార్టుమెంటును నోడల్ ఏజెన్సీగా నియమించి నిర్వహిస్తున్నట్లు కేసీ వేణుగోపాల్‌కు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా రానున్న ఫలితాలు, దానికి అనుగుణంగా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల గుర్తింపు సులభతరం కావడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఫార్ములాను ఫైనల్ చేయడానికి దోహదపడడం... ఇలాంటి అనేక అంశాలను వివరించారు. కులగణన కోసం రూపొందించిన ప్రశ్నావళి, ప్రొఫార్మాను అందజేశారు.

# ఎపికి తరలిరండి

## సినీ పరిశ్రమకు మంత్రి కందుల పిలుపు




**అమరావతి,అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర పర్యాటకంపై దృష్టిసారిస్తోందని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. రాష్ట్రంలోని ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్తే మూడు నాలుగు రోజులు అక్కడే ఉండేలా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టూరిజం ట్రావెల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుందని మంత్రి చెప్పారు. టికెట్ల ధరలు పెంచాలని అడుగుతున్నారని, తెలుగు సినిమాలకు తప్పకుండా సహకారం అందిస్తామని, అంతకంటే ముందు చిత్ర పరిశ్రమ విజయవాడకు తరలివస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని, అందుకే పీపీపీ విధానంపై దృష్టిపెడుతున్నామని తెలిపారు. అందరి సలహాలు తీసుకొని అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ తీసుకొస్తామని చెప్పారు. స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాల కింద రాష్ట్రానికి త్వరలో రూ.1000 కోట్లు కేటాయిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి దుర్గేశ్ చెప్పారు. రాష్ట్రంలో భారీ తీర ప్రాంతం ఉన్నా బ్లూ ఫాగ్ బీచ్ ఒక్కటే ఉందని అన్నారు. మిగిలిన బీచ్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. ఏపీలోని పర్యాటక ప్రాంతాలపై అందరూ కలసి ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో చిత్రీకరణ జరుగుతున్న ప్రాంతాల అసలైన పేర్లను సినిమాల్లో ప్రస్తావించాలన్నారు. అప్పుడే ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# హోటళ్లకు బాంబు బెదిరింపు.. ఉలిక్కిపడ్డ తిరుపతి



**తిరుపతి అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
తిరుపతిలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. స్టార్ హోటళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. లీలామహల్ సమీపంలోని మూడు ప్రైవేటు హోటళ్లు, కపిలతీర్థం, అలిపిరి సమీపంలోని హోటళ్లకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. నగదు ఇవ్వాలని, లేదంటే చంపుతామని, మీ హోటళ్లలో పలుచోట్ల బాంబులు పెట్టామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. హోటల్స్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. బాంబు బూచీ సమాచారంతో నగర వాసులు ఉలిక్కి పడ్డారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెయిల్ ఎవరుచేశారు, ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఆరాతీస్తున్నారు. తిరుపతి విమానాశ్రయంలో స్టార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎస్5-154 విమానానికి బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆదమ్‌లాన్జా 333 పేరుతో ఉన్న ఎక్స్ ఖాతా నుంచి బెదిరింపు మెసేజ్ పంపినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమై ఎయిర్?పోర్టుకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఐకాన్ స్టార్ కు హైకోర్టులో ఊరట

## నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దు : న్యాయస్థానం



**అమరావతిఅక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణకు రాగా.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అలాగే ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లారు.. విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు..

# కొత్తగా 13 జిల్లా పట్టణాభివృద్ధి సంస్థలు

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## ఇప్పటికే ఉన్న యూడీఏల పరిధి పెంపు

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
రాష్ట్రంలో కొత్తగా 13 పట్టణాభివృద్ధి సంస్థలు (అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పాటు చేసింది.ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లకు తోడు వనపర్తి, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, మహబూబాబాద్, కొత్తగూడెం, కామారెడ్డి, కాగజ్‌నగర్, జోగులాంబ గద్వాల, ఆదిలాబాద్ జిల్లాల పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల ప్రకారం రోడ్ నెట్‌వర్క్, తాగునీరు, ఉపాధి అవకాశాలు, శాటిలైట్ టౌన్‌ప్‌ల అభివృద్ధి తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ యూడీఏల పరిధిలోకి తీసుకువచ్చారు. వీటితోపాటు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, నిజామాబాద్, స్తంభాద్రి (ఖమ్మం), మహబూబ్‌నగర్, వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిని పెంచారు. ఈ మేరకు ఆయా యూడీఏల పరిధిలోనికి వచ్చే మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ ఉత్తర్వుల్లో నోటిఫై చేశారు.

# శాంతి భద్రతలపై నిఘా..

**షాద్ నగర్ పోలీసుల తనిఖీలు..**

**నిషేధిత వస్తువులపై ప్రత్యేక సోదాలు..**

**ఏసీపీ రంగస్వామి అధ్వర్యంలో ఫరూక్ నగర్ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు..**

**ప్రార్థన మందిరాలు, వాహనాలు,గుట్కా, బెల్టు షాపుల తనిఖీలు..**



**,(షాద్ నగర్)అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
షాద్ నగర్ పట్టణంలో శాంతిభద్రతల ను కాపాడేందుకు ముందస్తు చర్యగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి శంషాబాద్ డిసిపి రాజేష్ ల ఆదేశాలతో నాకాబంది నిర్వహిస్తున్నామని షాద్ నగర్ ఏసిపి రంగస్వామి తెలిపారు.
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలోని ఫరూఖ్ నగర్,రైతు కాలనీ ప్రాంతాలలో షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి,పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, షాద్ నగర్ రూరల్ సిఐ,తదితర మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో కలిసి మొత్తం 60 మంది పోలీసు సిబ్బంది 6 బృందాలుగా విడిపోయి ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.పోలీసులు భారీ ఎత్తున నాకాబంధీ నిర్వహించారు. ప్రార్థనా మందిరాలు, వాహనాలు,గుట్కా, బెల్టు షాపుల తనిఖీలు చేపట్టారు.అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు డ్రైవింగ్ లెసెన్సు, ఆర్.సి.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. వాహనాల రాకపోకలు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీసులు పరిశీలించారు.పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర సీఐలు నాకాబంధీలో పాల్గొన్నారు.మొత్తం ఈ ఆపరేషన్లో ఏసీపీ ఆధ్వర్యంలో ఐదు మంది సీఐలు.60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్ ఆదేశాలతో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా,అనుమతి లేకుండా మద్యం విక్రయించడం, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ప్రార్ధనా స్థలాల వద్ద పరిశీలన చేసినట్లు ఏసీపీ రంగస్వామి మీడియాకు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల కోసం వాట్సాప్ సేవలు

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా పత్తి రైతుల సౌకర్యార్థం వాట్స్ యాప్ సేవలు ప్రారంభం కానున్నాయి. పత్తి కొనుగోలు సంబంధిత సేవలు 88972 81111 వాట్స్ యాప్ నెంబర్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. పత్తి రైతులు తమ పంటను అమ్ముకోవడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాల మేరకు వాట్స్ యాప్ సేవలు ప్రారంభించారు. పత్తి రైతులు, పత్తి కొనుగోలు సంబంధిత సే వలు అంటే రైతు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లలో వేచి ఉం డే సమయం, కొనుగోలు వివరాలు వంటి అంశాలను రైతులు తమ ఇంటి వద్దనే ఉండి ఈ వాట్స్ యాప్ చాట్ ద్వారా తెలుసుకొనే వెసులుబాటు కలుగుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పింజ రక ము ఒక క్వింటాలుకు రూ.7521, (పింజ పొడువు (మి.మీ)29.5 నుండి 30.5, మైక్రోనీర్ విలువ 3.5 నుండి 4.3) గా, పింజ రకము ఒక క్వింటాలుకు రూ.7471,(పింజపొడువు (మి.మీ) 29.01 నుండి 29.49, మైక్రోనీర్ విలువ 3.6 నుండి 4.8) గా, పింజ రకము ఒక క్వింటాలుకు రూ.7421, పింజ పొడువు (మి. మీ) 27.05 నుండి 28.5, మైక్రోనీర్ విలువ 3.5 నుండి 4.7 గా పత్తికి కనీసం మద్దతు ధ ర ప్రభుత్వం ప్రకటించారు. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండి, 8శాతం నుండి



12శాతం మ ధ్య ఉన్న పత్తికి మాత్రమే మద్దతు ధర లభిస్తుంది. తే మ శాతం ఎక్కువ ఉన్న పత్తికి తక్కువ మద్దతు ధర లభిస్తుంది. రైతులు తమ పత్తిని పూర్తిగా ఎండబెట్టి తేమ శాతం తక్కువగా ఉందని నిర్ధారించుకున్న త ర్వాతనే ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాల వద్ద అమ్ముకోవాలని మంత్రి సూచించారు.

ఈ పత్తి సీజన్‌లో రైతు లు వారి పత్తిని సులభంగా విక్రయించేందుకు మా ర్కెటింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని, రైతులం తా మార్కెటింగ్ శాఖ తీసుకువచ్చిన వాట్స్ యాప్ చాట్ ఉపయోగించి ఎలాంటి ప్రయాసలు పడకుం డా పత్తిని అమ్ముకోవాలని మంత్రి రైతులని కోరా రు. రైతులకు ఎటువంటి ఫిర్యాదులున్నా కూడా ఈ వాట్సాప్ చాట్ ద్వారా తెలిపితే మార్కెటింగ్ శాఖ సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని మంత్రి వెల్లడించారు.

# డేటాఫ్ బర్త్ కు ఆధార్ ప్రామాణికం కాదు


## పాఠశాల రికార్డులో ఉన్న పుట్టిన తేదీనే పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీం

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
డేట్ ఆఫ్ బర్త్ నిర్ధారణకు ఆధార్ ప్రామాణికం కాదని, పాఠశాల రికార్డులో ఉన్న పుట్టిన తేదీనే పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో పంజాబ్ %-% హర్యానా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కన పెట్టింది. రోడ్డు ప్రమాద బాధితుడికి పరిహారం చెల్లించే పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. యూఐడీఏఇ ఇచ్చిన తాజా సర్క్యులర్ ప్రకారం .. ఆధార్ కేవలం గుర్తింపు కోసమేనని, పుట్టిన తేదీకి రుజువు కాదన్న విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేసింది. విషయంలోకి వెళితే .. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ వ్యక్తికి రూ.19.35 లక్షల పరిహారం చెల్లించాలని రోహ్‌తక్‌లోని మోటారు యాక్సిడెంట్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత ఈ కేసు పంజాబ్ %-% హర్యానా హైకోర్టుకు చేరింది. స్థానిక ట్రైబ్యునల్ వయసును తప్పుగా పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకుందని హైకోర్టు పేర్కొంటూ పరిహారాన్ని రూ.9.22 లక్షలకు కుదించింది. బాధితుడి ఆధార్ కార్డు ఆధారంగా వయస్సు 47 ఏళ్లుగా నిర్ధారించి పరిహారం లెక్కకట్టినట్లు పేర్కొంది.దీనిని సవాల్ చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పాఠశాల రికార్డుల ప్రకారం బాధితుడి వయసు 45 ఏళ్లు మాత్రమేనని అతని తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీంతో జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం .. ఆ వాదనతో ఏకీభవిస్తూ.. మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది.

# చంచల్‌గూడ నుంచి జానీ మాస్టర్ విడుదల

## లైంగిక వేధింపులు, పోక్సో కేసులో నిందితుడు

**హైదరాబాద్ అక్టోబర్ 25 (జర్నలిస్ట్ వార్త ):**
అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శు క్రవారంచంచల్ గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చంచల్ గూడ జైలు నుంచి బయటకు వచ్చారు. 36 రోజులు పాటు ఆయన చంచల్ గూడ జైల్లో ఉన్నారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకువచ్చారు. జానీ మాస్టర్‌పై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ కాగా, అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారు. తనపై జానీ మాస్టర్ లైంగిక దాడికి పాల్పడ్డట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.తాను మిన్నకుండిపోవడాన్ని అవకాశంగా తీసుకుని, తరచూ షూటింగ్ ప్రదేశాల్లో వేధించేవాడని.. వ్యానిటీ వ్యాన్‌లో తన కోరిక తీర్చాలంటూ బలవంతపెట్టేవాడని వివరించారు. ఒప్పుకోకుంటే తన జుట్టు పట్టుకుని దాడి చేసేవాడని.. ఓ సందర్భంలో అద్దంతో నా ముఖంపై కొట్టాడని వాపోయారు. మాట వినకపోతే.. షూటింగ్ లొకేషన్‌లో అందరి ముందు అవమానపరిచేవాడని, అసభ్యంగా తాకేవాడని



తెలిపారు. మతం మారి, తనను పెళ్లి చేసుకోవాలని హింసించేవాడని చెప్పారు. జానీ మాస్టర్ వేధింపులు పెరగడంతో.. తాను సొంతంగా పనిచేయడం ప్రారంభించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపారు.

# కాలాంతకులు!

విమానానికి బాంబు బెదిరింపు.. ఈ మధ్య తరచుగా వినిపిస్తోన్న మాట. విమానాలు, రైళ్లు, స్కూళ్లకు ఈ బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. గత రెండు వారాల నుంచి విమానాలకు వస్తున్న బెదిరింపు కాల్స్‌తో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఒకటి రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో ఏకంగా 169 ఫేక్ కాల్స్ వచ్చాయి. ఈ ఫేక్ కాల్స్‌ను కేంద్ర పౌరవిమానయాన శాఖ సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కచ్చితంగా పట్టుకొని శిక్షిస్తామని హెచ్చరించింది. అయినప్పటికీ ఈ బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలకు ఈ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి. 80కి పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపు కాల్స్ అంతకంతకూ పెరిగిపోతుండడంతో భారతీయ విమానయాన సంస్థలకు పెద్ద తలనొప్పిగా మారింది. గురువారం ఒక్క రోజే ఏకంగా 95 విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎయిరిండియా, ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్‌తో పాటు ఇతర ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలు ఈ జాబితాలో ఉన్నాయి. తాజాగా శంషాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. విమానంలోని 130 మంది ప్రయాణీకులను కిందికి దించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మరోవైపు రెండు రోజుల క్రితం దేశంలోని సీఆర్‌పీఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశాలను పంపించారు. నైట్రైట్ ఆధారిత పేలుడు పదార్థాలను తరగతి గదుల్లో అమర్చినట్టు మెయిల్స్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న





రెండు సీఆర్‌పీఎఫ్ స్కూళ్లకు సికింద్రాబాద్‌లోని మరో సీఆర్‌పీఎఫ్ స్కూల్‌కి ఈ బెదిరింపులు వచ్చాయి. ఇవన్నీ అర్ధరాత్రి సమయంలో వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఢిల్లీలోని ఓ స్కూల్ వద్ద బాంబు పేలడంతో భయాందోళనలు నెలకొన్నాయి. మరోవైపు తిరుపతిలోని నాలుగు హోటళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. అర్ధరాత్రి సమయంలో మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. హోటళ్లలోని ప్రతి రూమ్‌ని డాగ్, బాంబు స్క్వాడ్‌తో తనిఖీ చేశారు.

**జీవితఖైదు విధించేలా కేంద్రం చర్యలు**

బెదిరింపు కాల్స్, మెయిల్స్ పెడుతున్నవారికి కేంద్ర ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇలాంటి కాల్స్ చేసేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టసవరణ చేస్తామని హెచ్చరించింది. అంతేకాదు నో ఫ్లయర్స్ జాబితాలో చేర్చుతామని పేర్కొంది. అయినప్పటికీ ఈ బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. ఈ వరుస బెదిరింపు కాల్స్ పౌర విమానయాన రంగానికి భారీ నష్టం జరుగుతోంది. అంతేకాదు ప్రయాణీకులకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. సోషల్ మీడియాలో విమానాలకు వచ్చిన బెదిరింపులు నకిలీవని తేలినప్పటికీ వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులు ఎవరనేది అధికారులు గుర్తించలేకపోతున్నారు.

# డిసెంబర్ నాటికి హైడ్రోజన్ ట్రైన్స్

**బెంగళూరు :** భారతలో రైల్వే వ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. అతిపెద్ద రైల్వే వ్యవస్థ శతాబ్దాల క్రితమే భారత్‌లో ఏర్పడింది. బ్రిటిష్ పాలనలోనే రైలు మార్గాల నిర్మాణం జరిగింది. విస్తరణ, ఆధునికీకరణతో కొత్త పుంతలు తొక్కుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా భారత రైల్వే కూడా మార్పులు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు రైళ్లను, ట్రాక్‌ను ఆధునికీకరిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల సెమీ స్పీడ్ రైళ్లను ప్రారంభించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించింది. వీటితో దేశంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం బాగా తగ్గింది. తాజాగా మరో అద్భుతమైన ప్రాజెక్టుకు భారత రైల్వే సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది చివరి నాటికి తొలి హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ రైలును హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసింది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ప్రోగ్రాంలో భాగంగా దశల వారీగా 35 హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలో జర్మనీకి చెందిన టీయూవీ? ఎస్‌యూడీ సంస్థ రైతు భద్రతకు సంబంధించిన సేఫ్టీ ఆడిట్ నిర్వహించేందుకు సిద్ధమైంది. హైడ్రోజన్ రైలును పట్టాలు ఎక్కించేందుకు భారత రైల్వ భారీగా ఖర్చు చేస్తోంది. ఒక్కో యూనిట్‌కు రూ.10 కోట్లకుపైగా ఖర్చవుతుందని సమాచారం. ఒక్కో రైలుకు సుమారు రూ.80 కోట్ల వరకు ఖర్చవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీని గ్రాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. మొదటి రైలు నమూనాను హరాయనాలోని 89 కిలోమీటర్ల జింద్?సోనిపట్ మార్గంలో పరీక్షిస్తున్నారు. ప్రస్తుతం చెన్నైలోని ఇంటిగ్రల్ కోట్ ఫ్యాక్టరీలో ఇంటిగ్రేషన్ పనులు




జరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నాలుగు దేశాల్లో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు ఉండగా, భారత్ ఈ జాబితాలో ఐదో దేశంగా చేరనుంది. ఫ్రెంచ్ కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది. 2018 నుంచి ఫ్రాన్స్‌లో ఈ హైడ్రోజన్ రైలు నడుస్తోంది. భారత్‌లో మాత్రం మొట్టమొదటి రైలు ఈ ఏడాది చివరకు పట్టాలెక్కనుంది. హర్యానాలో నడిచే ఈ రైళ్లకు జింద్‌లో ఉన్న 1 ఎండబ్ల్యూ పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ నుంచి హైడ్రోజన్ అందిస్తారు. అక్కడ రోజుకు దాదాపు 430 కిలోల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. 3 వేల కిలోల హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం కూడా ఉంది. సాధారణ రైలులో ఉండే ఇంజన్ స్థానంలో ఈ రైలులో హైక్ష6డోజన్ ఇంధన కణాలు ఉంటాయి. నీటితో నడిచే ఈ రైళ్లు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ లేదా పార్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారరాలను విడుదల చేయవు.ఇక హైడ్రోజన్ రైలు నాలుగు కోచ్‌లు ఉంటాయి. నీలగిరి మౌంటైన్ రైల్వే, డార్జిలింగ్ హిమాలయన్ కల్కా సిమ్లా రైల్వే, కాంగ్రా వ్యాలీ, బిల్మోరా వాఘై, హర్వార్ దేవ్‌గర్ మదారియా మార్గాల్లో ఈ రైలును నడిపేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ రైలు వేగం గంటకు 140 కిలోమీటర్లు ఉంటుందని అంచనా. డీజిల్ ఇంజిన్‌తో పోలిస్తే హైడ్రోజన్ రైలును నడిపేందుకు ఎక్కువ ఖర్చవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిలో గ్రీన్ హైడ్రోజన్‌కు దాదాపు రూ.492 ఖర్చవుతుంది. డీజిల్ రైలుకన్నా 27 శాతం ఇంధన ఖర్చు ఎక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఢిల్లీలో డేంజర్ బెల్స్

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కాలుష్య స్థాయి మరింత ప్రాణాంతకంగా మారింది. కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్య తీవ్రతతో కళ్ల మంటలు, గొంతు నొప్పి, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంతో ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది.ఢిల్లీలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 2 ను అమలు చేస్తోంది అక్కడి ప్రభుత్వం. కాలుష్యాన్ని నియంత్రించడానికి గ్రీన్ వార్ రూమ్ ను ఏర్పాటు చేసిన ఢిల్లీ ప్రభుత్వం.. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ ఆన్, వెహికల్ ఆఫ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరుతోంది. ఇందుకోసం వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవాలని సూచించింది ప్రభుత్వం.ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పైన సగటున 349 పాయింట్లుగా కాలుష్యం తీవ్రత నమోదు కావడం జరిగింది. ఈ తరహా పరిస్థితులు మరికొద్ది రోజులు పాటు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో



పంట వ్యర్థాల దహనంతో అక్కడి నుంచి వచ్చే పొగ, దుమ్ము, ధూళి కాలుష్యం అంతా ఢిల్లీని కమ్మేస్తోంది. ఢిల్లీలో విండ్ స్పీడ్ లేకపోవడం, పొగ మంచు కురుస్తుండటం, శీతాకాలం ప్రారంభం అవుతుండటంతో ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పొగ, దుమ్ము, ధూళి, కాలుష్యం అంతా కూడా గాలిలోనే నిలిచిపోయి కాలుష్యం తీవ్రత అనేది అధికంగా నమోదవుతున్న పరిస్థితి ఉంది.ప్రపంచంలోనే కాలుష్య ప్రభావిత నగరాల్లో ఢిల్లీ ముందు వరుసలో ఉన్న పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ప్రజానికం తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా కళ్ల మంటలు, దగ్గు, గొంతు నిప్పి, శ్వాస కోశ సంబంధ సమస్యలు.. కాలుష్య తీవ్రత అధికంగా ఉండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి.ఉదయం మార్నింగ్ వాక్స్ వెళ్లలేని పరిస్థితి. విజిబులిటీ గణనీయంగా పడిపోతున్న పరిస్థితి ఉంది. దుమ్ము, ధూళి కణాలు గాలలోనే నిలిచి ఉండటంతో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఢిల్లీలో నెలకొన్నాయి. కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో కాలుష్య తీవ్రత ప్రతీ ఏడాది శీతాకాలం సమయానికి ఢిల్లీ వాసులు కొంత ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

## మధ్యప్రదేశ్‌లో ఘోరం..
## వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళలపై అత్యాచారం

**భోపాల్:** వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళలపై అత్యాచారం జరిగింది. కొత్తగా పెళ్లైన యువతిపై కొందరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అలాగే మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మహిళపై లైంగిక దాడి జరిగింది. మధ్యప్రదేశ్‌లోని రెండు నగరాల్లో ఈ రెండు దారుణాలు జరిగాయి.



కొత్తగా పెళ్లైన 19 ఏళ్ల యువతి, 20 ఏళ్ల యువకుడైన భర్తతో కలిసి సోమవారం రాత్రి రేవాలోని పిక్నిప్ స్పాట్‌కు వెళ్లింది. అక్కడున్న ఫౌంటెన్ వద్ద భర్తతో ఆమె గొడవపడింది. ఇంతలో ఐదుగురు వ్యక్తులు ఆ యువతి వద్దకు వచ్చారు. భర్తను చెట్టుకు కట్టి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు వంద మంది అనుమానితులను ప్రశ్నించారు. కాగా, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళపై ఇండోర్‌లో అత్యాచారం జరిగింది. సోమవారం అర్ధరాత్రి వేళ ఒంటరిగా రోడ్డుపై నడిచి వెళ్తున్న ఆమెను 20 ఏళ్ల యువకుడు గమనించాడు. ఆ మహిళను తన వెంట తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయాడు. బాధిత మహిళను గస్తీ పోలీసులు గమనించి హాస్పిటల్‌కు తరలించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఒకే రోజు రెండు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలపై అత్యాచారం జరుగడంతో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి.

## ఈ నెల చివరికి
## ఎల్‌ఏసీ వద్ద పెట్రోలింగ్ పునరుద్ధరణ..!



భారత్-చైనా మధ్య తూర్పు లధక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద గత కొన్నేండ్ల నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనపై ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చిన విషయం తెలిసిందే. ఎల్‌ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారం కుదుర్చుకున్నాయి. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ మొదలైంది. తూర్పు లధక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ , డెప్సాన్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ఈ నెల చివరికంతా పునరుద్ధరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. వాస్తవానికి గాల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఆ తర్వాత ఇరుదేశాల 50-60వేల మంది సైనికులను ఎల్‌ఏసీలో మోహరించాయి. చైనాను ఎదుర్కొనేందుకు డోక్లామ్ తరహాలో భారత్ వ్యూహాలను సిద్ధం చేసింది. చైనా సైన్యాన్ని ఉపసంహరించుకోవాల్సిందేనని భారత్ స్పష్టం చేసింది. 2020 నాటి పరిస్థితిని పునరుద్ధరించాల్సిందేనని చెప్పింది. దాదాపు నాలుగున్నరేళ్ల తర్వాత చైనా మెట్టుదిగి వచ్చింది. జూన్ 15, 2020న గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణలో కల్నల్‌తో సహా 20 మంది సైనికులు అమరులయ్యారు. చైనాకు చెందిన 40 మంది సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే, సైనికుల మరణాలను చైనా ధ్రువీకరించలేదు. 1962 యుద్ధం తర్వాత ఇరుదేశాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది.

## భారతీయ ఉద్యోగులకు జర్మనీ గుడ్ న్యూస్



భారతీయులకు జర్మనీ గుడ్ న్యూస్ చెప్పింది. నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికుల వీసాలను 20,000 నుంచి 90,000కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన 18వ ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024లో ప్రధాని మాట్లాడుతూ.. ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సదస్సులో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ముఖ్యమైన సమయంలో జర్మన్ క్యాబినెట్ 'ఫోకస్ ఆన్ ఇండియా' పేరిట డాక్యుమెంట్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగుల వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించినట్లు ఈ సందర్భంగా మోదీ ప్రకటించారు. ఈ నిర్ణయం జర్మనీ వృద్ధికి దోహదపడుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

## మోదీ ప్రభుత్వం శుభవార్త

కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద ఇచ్చే రుణ పరిమితిని రెండింతలు చేసింది. ఈ స్కీం కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల వరకు రుణం ఇస్తున్నారు. దీనిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక



శాఖ మంత్రి ప్రకటించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన 2024 జులై 23 నుంచి ఇది అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఆర్థిక మద్దతు, కొత్త వ్యాపారాల అభివృద్ధి, విస్తరణకు మద్దతు ఇవ్వడం పీఎంఎంవై ప్రధాన ఉద్దేశం. ఈ స్కీంను 2015లో మోదీ ప్రభుత్వం ప్రారంభించింది. సమీప బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల నుంచి ముద్ర లోన్లు వస్తాయి.

# చిరంజీవికి నాగార్జున ఆహ్వానం

## అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం



మెగాస్టార్ చిరంజీవి అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారని తెలిసిందే. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనుంది. 2024 కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవికి ఆహ్వానం అందించాడు అక్కినేని నాగార్జున. చిరంజీవిని కలిసి అవార్డ్ సెర్మనీకి రావాల్సిందిగా ఆహ్వానపత్రికను అందించాడు నాగార్జున. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. రెండేళ్లకోసారి ఏఎన్నార్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు.



# అది అంత ఈజీ కాదు..

## రాజకీయాల్లో ఎంట్రీపై మెగామేనల్లుడు ఆసక్తికర వ్యాఖ్యలు!

సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయిదుర్గా తేజ్ రాజకీయాల్లోకి రావడంపై తాజాగా ఆసక్తికికర వ్యాఖ్యలు చేశారు. ఓ వెబ్‌సైట్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన ప్రస్తుత రోజుల్లో రాజకీయాల్లోకి రావడం అంత ఈజీ కాదన్నారు. ఎన్నో విషయాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం తన దృష్టంతా సినిమాలపైనే అని స్పష్టం చేశారు. ఎన్నో విభిన్నమైన చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించాలని అన్నారు. పాలిటిక్స్‌లో రావాలనే ఆలోచన ప్రస్తుతం తనకు లేదన్నారు. రాజకీయాల్లోకి రావాలంటే ముఖ్యంగా ప్రజా సమస్యలపై అవగాహన ఉండాలని తెలిపారు. అలాగే ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో తనకు జరిగిన రోడ్డు ప్రమాదాన్ని సాయిదుర్గా తేజ్ గుర్తు చేసుకున్నారు. ఇది తనకు పునర్జన్మ అని అన్నారు. ఆ ప్రమాదం తర్వాత దాదాపు రెండు వారాల పాటు కోమాలో ఉన్న విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనం డ్రైవ్ చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. తాను ఇవాళ ప్రాణాలతో ఉండటానికి కారణం హెల్మెటేనని తెలిపారు.
ఇదిలాఉంటే... ప్రస్తుతం సాయిదుర్గాతేజ్ చేతిలో ఒక్క సినిమా మాత్రమే ఉంది. కొత్త దర్శకుడు రోహిత్ కేపీ డైరెక్షన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. సరికొత్త సబ్జెక్ట్‌తో ఈ సినిమా రూపుదిద్దుకుంటున్నట్లు సమాచారం. ఇక గతేడాది మెగా మేనల్లుడు రెండు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. వాటిలో విరూపాక్ష సూపర్ హిట్ కాగా, మామయ్య పవన్ కల్యాణ్‌తో కలిసి నటించిన బ్రో మూవీ పర్వాలేదనిపించింది.



# సెట్స్ కి వెళ్తే నీరసం.. నిద్ర వచ్చేస్తున్నాయ్!

కృతిసనన్ అలియాస్ సీతమ్మ గురించి పరిచయం అవసరం లేదు. చిన్న వయసులోనే జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకుని భారతీయుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఎంతో మంది సీనియర్ నటీమణులు.. సహ చరులు ఉన్నా ఎవరికీ సాధ్యం కానిది చిన్న వయసులోనే సాధ్యం చేసింది. ఇండస్ట్రీకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి అనతి కాలంలో నే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. నేడు నవతరం భామలకు ఆదర్శంగానూ నిలుస్తోంది. అలాంటి భామకు సెట్లోకి వెళ్తే నిద్ర వచ్చేస్తుందని ఎంత మందికి తెలుసు. అవును ఈ విషయాన్ని కృతిసనన్ స్వయంగా తెలిపింది. ఇప్పటి వరకూ ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించాను. అద్భుతమైన నటులతో , అనుభవం ఉన్న దర్శకులతో పనిచేసాను. కానీ నేను ఛాలెంజింగ్ పాత్రల్లో నటిస్తేనే సెట్ లో ఉత్సాహంగా ఉంటాను. ఎప్పుడెప్పుడు వెళ్లి సెట లో నా పాత్ర సన్నివేశాలు పూర్తి చేస్తానా? అనే ఉత్సాహంతో ఎదురు చూస్తాను.కొన్నిసార్లు సవాల్ లేని పాత్రలు చేయాల్సి వస్తుంది. అప్పుడు సెట్ లో ఉత్తేజంగా ఉండలేను. నీరసం..నిద్ర వచ్చేస్తాయి. ఇలాంటి పాత్రలు చేయడం వల్ల ఎలాంటి సంతృప్తి కూడా కలగదు. కెరీర్ ఆరంభంలో ఎలాంటి పాత్రలు ఎంపిక చేసుకోవాలో తెలిసేది కాదు. పాత్రల గురించి తెలుసుకోవడానికి పదేళ్లు సమయం పట్టింది. ఎలాంటి పాత్ర చేయాలి? ఎలాంటి వాటిని రిజెక్ట్ చేయాలి? పాత్రను ఎలా ఎనాలసిస్ చేసుకోవాలి? కథను అర్థం చేసుకునే విధానం ఇవన్నీ ఇప్పుడు బాగా అలవాటు అయ్యాయి%-% అని తెలిపింది. ఇటీవలే అమ్మడు క్రూతో మంచి విజయం అందుకుంది. తాజాగా నేడుదో పత్తి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని తానే స్వయంగా నిర్మించింది.



# కేదార్ నాథ్-బదరీనాథ్ సందర్శించిన మంచు విష్ణు 'కన్నప్ప' బృందం

టాలీవుడ్ కథానాయకుడు ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం కన్నప్ప. ఉత్తరాది దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రం డిసెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో, కన్నప్ప చిత్ర బృందం కేదార్ నాథ్, బదరీనాథ్ క్షేత్రాల సందర్శనకు తరలి వెళ్లింది.
మంచు విష్ణు, మోహన్ బాబు, దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ తదితరులు హెలికాప్టర్ లో కేదార్ నాథ్, బదరీనాథ్ క్షేత్రాలకు వెళ్లారు. ఈ సందర్భంగా వారు సంప్రదాయ దుస్తులు ధరించి దైవ దర్శనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.

# నా విలువను పెంచదు..

## పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.



# రూ. 7.50 కోట్లతో లగ్జరీ కారు కొన్న రామ్‌చరణ్

పాన్ ఇండియా లెవల్లో అత్యధిక ఫాలోవర్స్ ఉన్న హీరోలలో రామ్ చరణ్ ఒకరు. కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న చరణ్.. తనదైన నటనతో విమర్శకులను మెప్పించాడు. విభిన్న కథలను ఎంచుకుంటూ తెలుగులో టాప్ నటుల్లో ఒకరిగా ఎదిగారు. సినిమాల్లో నటించడమే కాకుండా... మంచి వ్యాపారవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నాడు. తనకు కావాల్సింది ఏదైనా.. దక్కించుకునే రేంజ్‌కు ఎదిగాడు. ఇక ఈక్రమంలోనే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ఓ బ్రాండ్ న్యూ లగ్జరీ కార్ కొన్నాడట. టాలీవుడ్‌లో ఇంత ఖరీదైన లగ్జరీ కారు మరెవరికీ లేదట. కార్లంటే చాలా ఇష్టపడే రామ్ చరణ్.. తాజాగా రోల్స్ రాయిస్ స్పెక్టర్‌ను కార్‌ను కొనుగోలు చేశారట. ఈ కారు ధర దాదాపు 7.50 కోట్ల రూపాయలు. ఇక ఈ స్పెక్టర్ కారు రోల్స్ రాయిస్ లోని ఇతర కార్ల కంటే డిజైన్, టెక్నాలజీ పరంగా చాలా అడ్వాన్స్ స్టేజ్‌లో ఉంటుంది. ఇక ఇప్పటికే చరణ్ గ్యారేజీలో అనేక కార్లు ఉన్నాయి. అలాగే సొంతంగా ప్రైవేట్ జెట్ కూడా కలిగి ఉన్నాడు. అంతేకాదు.. విమానయాన పరిశ్రమలో రామ్ చరణ్ భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాడు. రామ్ చరణ్ సినిమా నిర్మాణంతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

# 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..?



బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు..? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాత నిమ్రత్ కుటుంబ జీవితం పూర్తిగా మారిపోయింది. ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ ది కింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.